# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 17-10-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

**1. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గనులు శాఖతో సహా పలు శాఖలపై సమీక్ష నిర్వహిస్తున్నారు.**

**2. ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, పాలన సంస్కరణలు మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.**

**3. రాయితీపై శనగ విత్తనాలు రైతులకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు వెల్లడించారు.**

**4. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ డి రమేశ్ ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు.**

==========================

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు పలు శాఖలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో గనులు శాఖ, రాష్ట్ర ఆదాయం పెంపు, ఉచిత ఇసుక వంటి అంశాలపై సంబంధిత అధికారులలో సమీక్ష నిర్వహిస్తున్నారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో ఇసుక అందుబాటులోకి తేవడం, ఇసుక అక్రమ రవాణాను నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తున్నారు. అనంతరం కార్మిక సంక్షేమ శాఖపై సమీక్ష నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

---------------------------

ఢిల్లీలో జరిగే ఆది కర్మయోగి అభియాన్ జాతీయ సదస్సులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు పాల్గొంటారు. వికసిత్ భారత్ లో భాగంగా. పీఎం జన్ మన్, ధర్తి అబా అభియాన్ కార్యక్రమాలతో కలిపి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ సదస్సును నిర్వహిస్తోంది. "గిరిజన గ్రామ విజన్ 2030 ఆలోచనల నుండి అమలు వరకు" అనే ఇతివృత్తంతో జరిగే ఈ సదస్సులో కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జువల్ ఓరం, కేంద్ర, రాష్ట్ర కార్యదర్శులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కర్మయోగి అభియాన్ ప్రతినిధులు హాజరవుతారు.

---------------------------

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు, పాలన సంస్కరణలను మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా

ప్యానలిస్టుల కార్యశాలలో ఆయన ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

వాయిస్ 33 సెకన్లు

---------------------------

రబీ సీజన్ కి రాయితీపై శనగ విత్తనాలు రైతులకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని శనగ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలని, ప్రతి రైతు అవసరాలకు సరిపడే విత్తనాలు అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు.

---------------------------

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వస్తు సేవల పన్ను – జీఎస్టీ సంస్కరణలు ద్వారా ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతున్నాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జీఎస్టీ తగ్గింపులు ద్వారా ముఖ్యంగా ఆతిథ్య రంగంలో ఉండే వ్యాపారస్తులకు, వినియోగదారులకు మరింత నగదు ఆదా అవుతోందని గుంటూరుకు చెందిన హోటల్ యజమాని హేమంత్ తెలుపుతూ,

వాయిస్ 27 సెకన్లు

---------------------------

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ డి రమేశ్ ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలోని హైకోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్.. జస్టిస్ రమేశ్‌తో ప్రమాణం చేయించారు. జస్టిస్ రమేశ్ అలహాబాద్ హైకోర్టు నుంచి ఇటీవల రాష్ట్ర హైకోర్టుకు బదిలీపై వచ్చారు.

---------------------------

ప్రపంచ ట్రోమా దినాన్ని ఈరోజు పాటిస్తున్నారు. గాయాలయిన సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకోని పక్షంలో ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదముందనే అంశంపై అవగాహన కల్పించేందుకు ట్రోమా దే నిర్వహిస్తున్నారు. మన దేశంలో 2011 నుంచి ట్రోమా దినాన్ని నిర్వహిస్తున్నారు. 'గాయాలను నిర్లక్ష్యం చేయడమేఅంగవైకల్యానికి, మరణానికి కారణమని' ప్రపంచ ఆరోగ్య సంస్థ–డబ్ల్యూ.హెచ్.ఓ. పేర్కొంది.

---------------------------

కేంద్రప్రభుత్వం తీస్కువచ్చిన వస్తు సేవల పన్ను –జిఎస్టి తగ్గింపులపై తిరుపతి జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన వ్యవసాయ పనిముట్లు, ఇతర సామగ్రి ధరలు మరింత అందుబాటులోకి వచ్చాయని శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం పెద్ద కనపర్తి గ్రామానికి చెందిన రైతు కె.ప్రసాద్ తెలియజేస్తూ..

వాయిస్ 25 సెకన్లు

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 127వ సంచిక ఈనెల 26వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది."మన్ కీ

బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 24వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రారంభించిన అభివృద్ధి పనులు రాష్ట్రాభివృద్ధికి మరింత దోహద పడతాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ, ప్రధానమంత్రి రాష్ట్ర పర్యటన రాయలసీమ అభివృద్ధి ఐక్యత సందేశాన్ని ప్రదర్శించిందన్నారు, దేశాభివృద్ధి పట్ల ప్రధానమంత్రి నిబద్ధత, ప్రజల పట్ల అవిశ్రాంత అంకితభావం స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆయన నాయకత్వంలో సంపన్నమైన, సమ్మిళిత దేశాన్ని నిర్మించడానికి కృషి చేస్తామని తెలిపారు.

---------------------------

రాష్ట్రంలో కౌలు రైతులకు ఆధార్ తరహా గుర్తింపు సంఖ్యను జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్‌జిలాని తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో కౌలు రైతుల గుర్తింపు సంఖ్య జారీ విధివిధానాలపై వ్యవసాయశాఖ అధికారులతో ఆయన నిన్న సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ, గుర్తింపు సంఖ్య ద్వారా భూములున్న రైతులతోపాటే కౌలు రైతులకు కూడా వివిధ రాయితీ పథకాలు, ప్రయోజనాలు పొందే వీలుంటుందని తెలిపారు. కౌలు రైతుల గుర్తింపు -సీసీఆర్‌సీ కార్డులు కలిగిన రైతులు గడువులోగా ఈ-పంటయాప్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాం దిగువ ట్రోపో ఆవరణంలో తూర్పు, ఈశాన్య గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో... రాష్ట్రంలో రానున్న రెండు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ పేర్కొంటూ..

..వాయిస్..34 సెకన్లు

---------------------------

విశాఖపట్నంలో వచ్చే నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడిదారులను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు లండన్లో పర్యటించనున్నారు. ఇందుకు అనుమతిస్తూ సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పర్యటనలో అంతర్జాతీయ రోడ్ షోలు నిర్వహించడం ద్వారా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, విధాన రూపకర్తలకు రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరించనున్నారు.రాష్ట్ర విధ్య శాఖ మంత్రి నారాలోకేష్ రేపట్నుంచి ఈ నెల 25వతేదీ వరుకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. పెట్టుబడులు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఆయన విదేశీ పర్యటనకు వెళ్ళనున్నారు.

---------------------------

---------------------------

---------------------------

====================